నమస్తే తెలంగాణ
నిపుణ
Guide to Excellence
02.
www.nipuna.ntnews.com,
www.facebook.com/ntnipuna

**సూరత్**

భారత నావికాదళ గైడెడ్ మిసైల్ యుద్ధనౌక 'సూరత్' శిఖరాన్ని(క్రెస్ట్) నవంబర్ 6న ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో గుజరాత్ సీఎం భూపేంద్ర పటేల్, చీఫ్ ఆఫ్ నేవల్ స్టాఫ్ అడ్మిరల్ ఆర్ హరికుమార్ పాల్గొన్నారు. ఈ శిఖరాన్ని 1836లో ఖంబాట్ దక్షిణ ద్వారం వద్ద నిర్మించిన ప్రసిద్ధ హజీరా లైట్‌హౌస్ ఆకారంలో రూపొందించారు. గుజరాత్‌లోని ఒక నగరం పేరును ఒక యుద్ధనౌకకు తొలిసారిగా పెట్టడంతో పాటు అదే నగరంలో ఆవిష్కరించడం విశేషం.

nipuna
Every Wednesday Free Supplement
29 నవంబర్ 2023
పేజీలు 8

# కొవిడ్-19 వల్ల ఏ రంగం రుణాత్మక వృద్ధి రేటును సాధించింది?




**1. కింది వాటిని జతపర్చండి.**

ఎ. Poverty and unbritish rule in India — 1. హిక్స్, ముఖర్జీ
బి. Wealth of Taxable capacity of India — 2. దాదాభాయ్ నౌరోజీ
సి. Consumer expenditure in India — 3. షా అండ్ కంబట్టా
డి. The Framework of the Indian Economy — 4. ఆర్‌సీ దేశాయ్

1) ఎ-2, బి-4, సి-3, డి-1
2) ఎ-2, బి-3, సి-1, డి-4
3) ఎ-2, బి-1, సి-4, డి-3
4) ఎ-2, బి-3, సి-4, డి-1

**2. స్వాతంత్ర్యం కంటే ముందు మొదటిసారి శాస్త్రీయ పద్ధతిలో జాతీయాదాయాన్ని అంచనా వేసినవారు ఎవరు?**

1) దాదాభాయ్ నౌరోజీ
2) వీకేఆర్‌వీ రావు
3) విలియం డిగ్బీ 4) ఆర్‌సీ దేశాయ్

**3. స్వాతంత్ర్యం రాక ముందు మొదటిసారి జాతీయాదాయాన్ని లెక్కించింది?**

1) ఎంఎన్ రాయ్ 2) వీకేఆర్‌వీ రావు
3) కేఎన్ రాజ్ 4) దాదాభాయ్ నౌరోజీ

**4. కింది వ్యాఖ్యలను చదవండి.**

ఎ. స్థూల దేశీయోత్పత్తిని లెక్కించేటప్పుడు ఇతర దేశాల్లో ఉన్న స్వదేశస్థులు సంపాదించిన ఆదాయాన్ని పరిగణనలోకి తీసుకుంటారు
బి. యంత్రాల వాడకం వల్ల ఏర్పడే తరుగుదలను స్థూల జాతీయోత్పత్తి నుంచి తీసివేస్తే నికర జాతీయోత్పత్తి తెలుస్తుంది
సి. ఒక ఆర్థిక సంవత్సరంలో ఒక దేశ ప్రజల సగటు ఆదాయాన్ని తలసరి ఆదాయం అంటారు

**పై వాటిలో సరైన వ్యాఖ్యలేవి?**

1) ఎ, బి 2) బి, సి
3) ఎ, సి 4) ఎ, బి, సి

**5. కింది వాటిని జతపర్చండి.**

ఎ. C+I+G+X-M — 1. NDP
బి. జీడీపీ-తరుగుదల — 2. $NDP_{F.C}$
సి. $NDP_{MP}$ - IT+S — 3. వ్యయార్హాదాయం
డి. వ్యష్టి ఆదాయం-ప్రత్యక్ష పన్నులు — 4. జీడీపీ

1) ఎ-4, బి-2, సి-1, డి-3
2) ఎ-4, బి-1, సి-2, డి-3
3) ఎ-4, బి-1, సి-3, డి-2
4) ఎ-1, బి-4, సి-3, డి-2

**6. మూడు రంగాల ఆర్థిక వ్యవస్థకు సంబంధించి కింది వాటిని జతపర్చండి.**

ఎ. గృహ రంగ వ్యయం — 1. అప్పు ఇచ్చే వారికి, తీసుకొనేవారికి మధ్య వర్తిత్వం
బి. సంస్థల రంగ వ్యయం — 2. పన్నులు, పొదుపు, కారకాల ప్రతిఫలాలు
సి. ప్రభుత్వ రంగ వ్యయం — 3. వినియోగం, పొదుపు, పన్నులు
డి. మూలధన మార్కెట్ — 4. కారక, వస్తు సేవలపై వ్యయం, బదిలీ చెల్లింపులు

1) ఎ-2, బి-3, సి-1, డి-4
2) ఎ-3, బి-1, సి-2, డి-4
3) ఎ-3, బి-2, సి-4, డి-1
4) ఎ-3, బి-2, సి-1, డి-4

**7. కింది వాటిని జతపర్చండి.**

ఎ. ప్రస్తుత ధరలు — 1. మార్కెట్ ధరల కంటే తక్కువ
బి. స్థిర ధరలు — 2. గ్రాస్ వ్యాల్యూ యాడెడ్
సి. తరుగుదల — 3. వాస్తవ జీఎన్‌పీ
డి. సబ్సిడీలు — 4. నామమాత్రపు జీఎన్‌పీ

1) ఎ-4, బి-3, సి-1, డి-2
2) ఎ-1, బి-2, సి-3, డి-4
3) ఎ-4, బి-3, సి-2, డి-1
4) ఎ-1, బి-3, సి-4, డి-2

**8. విలువ కూర్పు (వ్యాల్యూ యాడెడ్) అంటే?**

1) పూర్తయిన వస్తువుల విలువ
2) ఉత్పత్తి విలువ-ఉత్పాదకాల విలువ
3) ఉత్పత్తి విలువ-మాధ్యమిక వస్తువుల విలువ 4) పైవన్నీ

**9. వ్యయార్హ ఆదాయం దేనికి సమానం?**

1) వ్యష్టి ఆదాయం-ప్రత్యక్ష పన్నులు
2) వ్యష్టి ఆదాయం-పరోక్ష పన్నులు
3) వ్యష్టి ఆదాయం-బీమా చెల్లింపులు
4) వ్యష్టి ఆదాయం-బదిలీ ఖర్చులు

**10. కింది వాటిలో ఒకటి జాతీయాదాయ అంచనా పద్ధతి కాదు. అది ఏది?**

1) ఉత్పత్తి పద్ధతి
2) ఎగుమతి-దిగుమతి పద్ధతి
3) ఆదాయ పద్ధతి 4) వ్యయ పద్ధతి

**11. ఒక దేశంలో స్థూల దేశీయోత్పత్తి కంటే దేశ జనాభా వేగవంతంగా పెరిగితే తలసరి ఆదాయం ....**

1) పెరుగుతుంది 2) తగ్గుతుంది
3) నిలకడగా ఉంటుంది
4) జనాభాకు, స్థూల దేశీయోత్పత్తికి మధ్య సంబంధం లేదు

**12. కొవిడ్-19 ప్రభావం వల్ల కింది ఏ రంగం రుణాత్మక వృద్ధి రేటును సాధించింది?**

ఎ. వ్యవసాయ రంగం
బి. పారిశ్రామిక రంగం సి. సేవారంగం

1) ఎ, సి 2) ఎ, బి, సి
3) బి, సి 4) ఏదీకాదు

**13. మనదేశం తీసుకున్న ఆధార సంవత్సరాల్లో లేని వాటిని గుర్తించండి?**

ఎ. 1950-51 బి. 1960-61
సి. 1970-71 డి. 1974-75
ఇ. 2018-19 ఎఫ్. 2011-12

1) ఎ, డి, ఇ 2) బి, సి, ఎఫ్
3) ఎ, బి, సి, డి, ఇ, ఎఫ్ 4) డి, ఇ, ఎఫ్

**14. కింది వాటిని జతపర్చండి.**

ఎ. $GDP_{(MP)}$ — 1. $GDP_{MP}$+(R-P)
బి. $GNP_{(MP)}$ — 2. $GDP_{MP}$-N
సి. $NDP_{(MP)}$ — 3. $GNP_{MP}$-D
డి. $NNP_{(MP)}$ — 4. C+I+G = (X-M)

1) ఎ-3, బి-2, సి-1, డి-4
2) ఎ-1, బి-4, సి-2, డి-3
3) ఎ-1, బి-2, సి-3, డి-4
4) ఎ-4, బి-1, సి-2, డి-3

**15. కేంద్ర గణాంక సంస్థ (సీఎస్‌వో)కు సంబంధించి సరైన అంశాలేవి?**

ఎ. సీఎస్‌వోను 1950లో ఏర్పాటు చేశారు
బి. జాతీయాదాయాన్ని సీఎస్‌వో 1954 నుంచి గణిస్తుంది
సి. సీఎస్‌వో+ఎన్ఎస్ఎస్‌వోలను కలిపి ఎన్ఎస్‌వోగా మార్చారు
డి. ఎన్ఎస్‌వో కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ కింద పనిచేస్తుంది

1) ఎ, బి, సి 2) బి, సి
3) ఎ, బి, డి 4) పైవన్నీ సరైనవే

**16. ఒక దేశ తలసరి ఆదాయ గణనకు ఉపయోగించే సూత్రం ఏది?**

1) మొత్తం కుటుంబ ఆదాయం / కుటుంబ సభ్యుల సంఖ్య
2) మొత్తం ప్రభుత్వ రాబడి / మొత్తం జనాభా
3) జాతీయాదాయం / మొత్తం జనాభా
4) వివిధ పరిశ్రమల మొత్తం ఆదాయం / పరిశ్రమలో పనిచేసే పనివారి సంఖ్య

**17. కింది వాటిలో Double Counting అంటే?**

1) బియ్యం, గోధుమలు లెక్కించడం
2) గోధుమలు, జొన్నలు లెక్కించడం
3) జొన్నలు, బియ్యం లెక్కించడం
4) వరి, బియ్యం లెక్కించడం

**18. Deflatorని దేనికి ఉపయోగిస్తారు?**

1) వస్తుమార్పులో సర్దుబాటుకు
2) జీఎన్‌పీలో అధిక పెరుగుదలను గణించడం
3) జీఎన్‌పీలో తగ్గుదలను గణించడానికి
4) ధరల స్థాయిలో మార్పులు సర్దుబాటు చేసేందుకు

**19. ఆర్థిక సర్వే- 2022-23, భారత ప్రభుత్వం ప్రకారం 2022లో స్థూల జాతీయోత్పత్తి పరంగా ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో భారతదేశ స్థానం?**

1) 3 2) 5 3) 4 4) 6

**20. 2022లో ఆసియా దేశాల్లో అత్యధిక స్థూల దేశీయ ఉత్పత్తి (జీడీపీ) కలిగిన దేశాన్ని గుర్తించండి?**

1) భారతదేశం 2) చైనా
3) జపాన్ 4) దక్షిణ కొరియా

**21. స్థూల దేశీయ ఉత్పత్తి, స్థూల జాతీయ ఉత్పత్తులను విభేదించేది?**

1) నికర విదేశీ ఆదాయం
2) జనాభా 3) పన్నులు
4) సబ్సిడీలు

**22. ప్రస్తుత ధరల ప్రకారం 2022-23లో (ముందస్తు అంచనా) తెలంగాణ తలసరి ఆదాయం?**

1) రూ.3.17 లక్షలు 2) రూ.2.17 లక్షలు
3) రూ.3.27 లక్షలు 4) రూ.3.07 లక్షలు

**23. కింది వాటిలో మధ్యంతర ఉత్పత్తి ఏది?**

1) గృహ రంగానికి విక్రయించిన ఉత్పత్తి
2) ఇతర దేశాలకు విక్రయించిన ఉత్పత్తి
3) ప్రభుత్వ సంస్థలకు విక్రయించిన ఉత్పత్తి
4) ప్రస్తుత ఉత్పత్తి కోసం ఉత్పత్తిదారులకు విక్రయించిన ఉత్పత్తి

**24. కింది వాటిలో సరైనవి గుర్తించండి.**

ఎ. భారతదేశంలో 2022-23 ప్రస్తుత ధరల ప్రకారం స్థూల దేశీయోత్పత్తి వృద్ధి రేటు 15.4 శాతం
బి. తెలంగాణ రాష్ట్రంలో ప్రస్తుత ధరల ప్రకారం స్థూల దేశీయోత్పత్తి వృద్ధి రేటు 15.6 శాతం
సి. భారతదేశంలో స్థిర ధరల ప్రకారం స్థూల దేశీయోత్పత్తి వృద్ధి రేటు 7 శాతం
డి. తెలంగాణ రాష్ట్రంలో స్థిర ధరల ప్రకారం స్థూల దేశీయోత్పత్తి వృద్ధి రేటు 7.4 శాతం

1) ఎ, సి 2) బి, సి
3) ఎ, సి, డి 4) అన్నీ సరైనవే

**25. 2022-23 సంవత్సరంలో ప్రస్తుత ధరల ప్రకారం భారతదేశ తలసరి ఆదాయం ఎంత?**

1) రూ.1,70,620 2) రూ.1,50,007
3) రూ.3,17,115 4) రూ.2,75,443

**26. కింది వాటిలో సరైనవి ఏవి?**

ఎ. GNP-తరుగుదల = NNP
బి. GDP+NFIA = GNP
సి. $NNP_{mp}$ + సబ్సిడీలు-పరోక్ష పన్నులు = $NNP_{FC}$
డి. జాతీయాదాయం అనేది ప్రవాహం

1) ఎ, బి, సి 2) బి, సి, డి
3) ఎ, బి, సి, డి 4) ఏదీకాదు

**27. జాతీయాదాయ అంచనాల కమిటీకి సంబంధించి సరైన అంశాలను గుర్తించండి?**

ఎ. ఈ కమిటీని నియమించింది భారత ప్రభుత్వం-1949
బి. ఈ కమిటీకి గల మరొక పేరు- హై పవర్డ్ ఎక్స్‌పర్ట్ కమిటీ
సి. దీని అధ్యక్షుడు పీసీ మహలనోబిస్
డి. దీనిలో సభ్యులు డీఆర్ గాడ్గిల్, వీకేఆర్‌వీ రావు

1) ఎ, డి 2) బి, సి, డి
3) ఎ, సి 4) ఎ, బి, సి, డి

**28. మార్కెట్ ధరలు, ఉత్పత్తి కారకాల ఖరీదు మధ్య తేడా ఏది?**

1) నికర పరోక్ష పన్నులు
2) మనం తీసుకొనే ధరలు
3) NFIA 4) తరుగుదల

**29. జీడీపీకి సంబంధించిన అంశాలను గుర్తించండి.**

ఎ. ఇది సంకుచిత భావన
బి. ఇది ప్రదేశానికి ప్రాధాన్యం ఇస్తుంది
సి. ఇది దేశ భూ భాగంలో జరిపే ఉత్పత్తిని తెలుపుతుంది

1) ఎ, బి 2) బి, సి
3) అన్నీ సరైనవే 4) ఏదీకాదు

**30. జాతీయాదాయాన్ని లెక్కించడంలో వేటిని మినహాయించాలి?**

1) భద్రతా దళాలపై చేసే ఖర్చు
2) గృహిణుల సేవలు
3) బ్యాంకులు సాధించే లాభాలు
4) ఏజెంట్లు పొందే కమిషన్

**31. 2022-23 ఆర్థిక సర్వే ప్రకారం ప్రస్తుత ధరల ప్రకారం రాష్ట్రం తలసరి ఆదాయాన్ని అవరోహణ క్రమంలో అమర్చండి?**

ఎ. గోవా బి. సిక్కిం సి. ఢిల్లీ డి. కర్ణాటక

1) ఎ, సి, బి, డి 2) ఎ, బి, డి, సి
3) ఎ, డి, సి, డి 4) ఎ, బి, సి, డి

**32. నేషనల్ స్టాటిస్టికల్ కమిషన్‌లో సరైన అంశాలను గుర్తించండి.**

ఎ. దీన్ని రంగరాజన్ కమిటీ సూచన ప్రకారం 2006లో ఏర్పాటు చేశారు
బి. దీని తొలి చైర్మన్ సురేష్ టెండూల్కర్
సి. దీని ప్రస్తుత చైర్మన్ రాజీవ్ లక్ష్మణ్ కారిందకర్

1) ఎ, సి 2) బి, సి
3) ఎ, బి 4) అన్నీ సరైనవే

**33. వ్యవసాయ రంగంలో లేని అంశం?**

1) అటవీ సంపద 2) మత్స్య సంపద
3) మైనింగ్, క్వారీయింగ్
4) పంటల ఉత్పత్తి

**34. కింది వాటిని జతపర్చండి.**

ఎ. భూమి — 1. బాటకం
బి. శ్రమ — 2. వేతనం
సి. మూలధనం — 3. వడ్డీ చెల్లింపులు
డి. వ్యవస్థాపన — 4. లాభం

1) ఎ-1, బి-2, సి-3, డి-4
2) ఎ-2, బి-1, సి-3, డి-4
3) ఎ-1, బి-3, సి-2, డి-4
4) ఎ-1, బి-2, సి-4, డి-3

**సమాధానాలు**

1-4, 2-2, 3-4, 4-2, 5-2, 6-3, 7-3, 8-3, 9-1, 10-2, 11-2, 12-3, 13-1, 14-4, 15-2, 16-3, 17-4, 18-4, 19-2, 20-2, 21-1, 22-1, 23-4, 24-4, 25-1, 26-3, 27-4, 28-1, 29-3, 30-2, 31-4, 32-4, 33-3, 34-1.

**పన్నాల శ్రవణ్ కుమార్**
ఎకనామిక్స్ ఫ్యాకల్టీ,
9866709280
హైదరాబాద్

